'ప్రభుత్వవిద్యారంగం,ఉపాధ్యాయుల సంక్షేమమే టిఎస్ యూటిఎఫ్ ప్రాధాన్యత

- టిఎస్ యూటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య



నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం మరియు ఉపాధ్యాయుల సంక్షేమానికై టిఎస్ యుటిఎఫ్ ఎల్లవేళలా కృషి చేస్తుందని టిఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య అన్నారు. సోమవారం టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్.కృష్ణ అధ్యక్షతన జరిగిన జిల్లా ఆఫీసుబేరర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఎనిమిదేళ్ళుగా ప్రభుత్వ విద్యారంగం తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయిందన్నారు. టిఎస్ యూటీఎఫ్ పక్షాన మరియు ఉమ్మడి పోరాటాల ఫలితంగా పదోన్నతులు, బదిలీల ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ వివిధ కోర్టు వివాదాల కారణంగా ఆగిపోయిందన్నారు. కనుక కొత్త ప్రభుత్వం వీటన్నిటిని పరిష్కరించి సంక్షోభాన్ని నివారించాలని ఇటీవల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ప్రాతినిధ్యం చేశామని తెలిపారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మంచి ఫలితాలను సాధించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ఉన్నతి" "తొలిమెట్టు" వంటి కార్యక్రమాలు ఉపాధ్యాయులపై ఒత్తిడి కలిగిస్తున్నది వాస్తవమేనని అయితే విద్యాశాఖ అధికారులు విద్యావేత్తలతో చర్చించి ఒత్తిడి లేని వాతావరణంలో బోధనాభ్యసన ప్రక్రియ ఉండేలా చూడాలని ఆ రకంగా రాష్ట్ర స్థాయిలో కృషి చేస్తామని తెలిపారు.సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్.యం.శ్రీధర్ శర్మ, రాష్ట్ర కమిటీ సభ్యులుఎ.చిన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలుఎం.ఉమాదేవి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.వెంకటేశ్వర్లు, పూర్వ అధ్యక్షులు పి.వహీద్ ఖాన్, జిల్లా కార్యదర్శులు పి.రామేశ్వరయ్య,కె.శంకర్, ఆర్.లక్ష్మణ్, ఆర్.లలితాబాయి, ఎం.శ్రీనివాస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎన్.నెహ్రూప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక



నవ తెలంగాణ మహబూబ్ నగర్

భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు అనుబంధం మహబూబ్ నగర్ టౌన్ కమిటీ 4వ మహాసభ సోమవారం ఇండస్ట్రియల్ లోని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆఫీసులో మహాసభ జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ,ముడా చైర్మన్ గంజి వెంకన్న, జిల్లా అధ్యక్షులు గోనెల రాములు ,కాపు గిరి యాదయ్య, పడమటి రాజు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగిస్తూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని. పెండింగ్ క్లైములు తక్షణమే పూర్తి చేయాలని, భావన నిర్మాణ రంగంలోని మెటీరియల్ ధరలు తగ్గించాలని, ఇసుకను అవసరమైన అన్ని నిర్మాణాలకు ప్రభుత్వమే సరఫరా చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు భీమా కార్డులు అందరికీసరఫరా చేయాలని ,మట్టి పునాది సాధారణ కార్మికులకు భీమా వర్తింప చేయాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం నూతన కమిటీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులుగా పడాల వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా వర్ధగాలన్న, కోశాధికారిగా వాస సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా కందూరు నాగయ్య, సహాయ కార్యదర్శిగా వెంకట్ రాములు ,రాజ్ కుమార్ , జాగారం చెన్నయ్య, ప్రచార కార్యదర్శిగా జుర్రు సత్యం, సలహాదారులుగా వరద లక్ష్మయ్య, కార్యవర్గ సభ్యులుగా గోపాల్, సోమ్లు నాయక్, దస్తగిరి, కృష్ణయ్య ,రాములు, మాసయ్య, ఆంజనేయులు ,రాజు, శ్రీను, గౌరవాధ్యక్షులుగా ఎర్ర వెంకటయ్య తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

దేశం విశ్వ గురువు కావాలంటే బిజెపి గెలవాలి



- బీజేపీ పార్టీ రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్

నవ తెలంగాణ మహబూబ్ నగర్

మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ వాజ్ పై పూర్తితో అధికారం చేపట్టిన బిజెపి పార్టీ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచంలో భారతదేశం విశ్వ గురువు కావాలంటే మూడవసారి బిజెపి గెలవాలని బిజెపి పార్టీ రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో వాజ్పేయి 99వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన అనంతరం పత్రిక విలేకరులతో మాట్లాడినారు. సుపరిపాలన అంటే వాజ్పేయి గుర్తుకొస్తారని తెలిపారు. దేశంలో వివక్షకు తావు లేకుండా బడుగు బలహీనవర్గా పేదలందరికీ సమానమైన పరిపాలన అందించడం దేశాన్ని అభివృద్ధి మార్గంలో నడపడం ప్రపంచంలో భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టడం ఒక బీజేపీకే సాధ్యమైందని తెలిపారు. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశంలో మూడోసారి పార్టీ అధికారంలోకి రావాలి ప్రపంచంలో భారత్ దేశానికి విశ్వ గురువని పేరు తీసుకు రావడమే లక్ష్యంగా బిజెపి పార్టీ పనిచేస్తుందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మాట్లాడుతూ తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను నియంత పాలనకు వ్యతిరేకంగా బిజెపి పోరాటం చేస్తే కాంగ్రెస్ పార్టీ గెలిచిందని వారు తెలిపారు. ఆ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ జిల్లాకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడం ఒక మంత్రి ఇక్కడే ఉండడం జిల్లా అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని ప్రజలందరూ భావిస్తున్నారని తెలిపారు. తక్షణమే జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు వీర బ్రహ్మచారి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

వాజ్‌పేయ్ సేవలు మరువలేనివి

నవతెలంగాణ మిడ్జిల్

భారతదేశానికి మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పేయ్ చేసిన సేవలు మరువలేనివని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్వర్ అన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రాల్లోని ప్రభుత్వ హాస్పిటల్, ప్రభుత్వ బాలికల వసతి గృహంలో, మరియు ప్రైవేటు హాస్పిటల్లో పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. అంతకుముందుకు ఆయన చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లె తిరుపతి , నరేందర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
మంగళవారం | డిసెంబర్ 26, 2023 | www.navatelangana.com

ఘనంగా క్రిస్మస్ వేడుక

నవతెలంగాణ మిడ్జిల్

మండల కేంద్రంతో పాటు వాడియాల బోయిన్పల్లి, కొత్తూరు, వెలుగోముల, చిల్వేర్, రెడ్డి గూడా, దోనూర్, తదితర గ్రామాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలను భక్తిశ్రద్ధలతోటి ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఏసుక్రీస్తు చరిత్రపై నాటిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పాస్టర్లు జాను, దేవదాస్ నాయుడు, సువార్త రాజు, రూపస్, పరిమళ రాజు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



సాగు లేక ఉపాధి కరువై

- ముందుకు సాగని వ్యవసాయ పనులు
- కాలుష్యంతో కూలీలు రాక సాగును వదులుకుంటున్న రైతులు
- చిత్తనూరు ప్రజల బతుకులు ఆగం
- ఇథనాల కంపెనీతో ఆనారోగ్యాల బారిన ప్రజలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నారాయణపేట జిల్లా మరికల్ మండలం చిత్తనూరు జిన్నారం, ఎక్లాస్‌పూర్ గ్రామాల శివారులో ఇతనాల్ కంపెనీని ఏర్పాటు చేశారు.ఈ కంపెనీ కోసం ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీల భూములను అతి తక్కువ ధరకు కొనుగోలు చేశారు.పేదల భూములతో పాటు గైరాన్, పోరంపోగు, ప్రభుత్వ భూములు కలిపి మొత్తం 480 ఎకరాలను కంపెనీ కోసం సేకరించారు. ఎకరాకు రూ.2 లక్షల నుంచి 5 లక్షలకు మించి నష్ట పరిహారం ఇవ్వలేదు. కంపెనీ కొలుగోలుకు పోగా మిగిలిన భూములను రైతులు సాగు చేసుకుందామంటే అనేక సమస్యలు అడ్డువస్తున్నాయి. ముఖ్యంగా ఇథనాల్ కంపెనీ ద్వారా వచ్చే వ్యర్థపర్థాలను వాగులు, చెరువులు, పంట పొలాల్లో వదులుతున్నారు. దీంతో ఈ ప్రాంతం పకృతి మొత్తం విషతుల్యంగా



మారింది. చెరువుల్లో నీరు, భూమి గాలి విషమయం కావడంతో సాగు పరిస్థితి దయనీయంగా మారింది.



ఇథనాల్ కంపెనీ రాకతో నోటి కాడి బుక్క దూరం చేశారు. అతి తక్కువ ధరకు సాగు భూములు గుంజుకున్నారు. ఉన్న భూములల్లో వ్యవసాయ పనులు చేద్దామంటే కూలీలెవ్వరూ... రావడం లేదు. ఈ గ్రామాలల్లో నీరు, భూమి, గాలి కాలుష్యం కావడంతో కూలీ పనులకు రావడానికి చుట్టుపక్కల వారు నిరాకరిస్తున్నారు. భూములు లేక వ్యవసాయ పనులు సాగక రైతులు వలసలే శరణ్యమంటున్నారు. కాలుష్యం రహిత కంపెనీగా మార్చకుంటే... ఇక్కడి నుంచి మమ్ములను తరలించాలని ఇథనాల్ కంపెనీ సమీప ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కూలీల లేక సాగు చతికిల

చిత్తనూరు గ్రామ పరిధిలో సుమారు 3వేల ఎకరాల సాగు భూమి ఉంది. పత్తి, మిరప, వేరుశన, ఆముదం, మక్క వంటి పంటలు సాగవుతాయి. అయితే చితనూరు, జిన్నారం, ఎక్లాస్‌పూర్ గ్రామాలల్లో సాగుకోసం ఆరు నెలల పాటు ప్రతి రోజు 4వేల మంది కూలీలు అవసరం ఉంటుంది. కూలీలు ఇతర ప్రాంతాల నుంచి ఆటోలు కాలినడక ద్వారా ఇక్కడికి వచ్చేవారు. అయితే కాలుష్యం వల్ల ఈ గ్రామానికి కూలీలు ఎవ్వరూ... రావడం లేదు. దీంతో సాగు చితికిల బడింది. కూలీ పనులు చేసేవారు లేక సాగు పనులు చేయడం లేదు. ముఖ్యంగా జూరాల నీరు పుష్కలంగా ఉన్నా... పంటలను సాగు చేయలేని దయనీయ స్థితి ఉంది. ఇప్పటికైనా కంపెనీ వ్యర్థాలను ధ్వంసం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



కాలుష్యాన్ని తొలగించండి...

ఏడాదికి రెండు పంటలు సాగు చేసుకునే వాళ్లం.ఇక్కడ రైతులతో పాటు వ్యవసాయ కూలీలకు ఉపాది లబించేది. ఇక్కడ వాతావరణ కాలుష్యం ఏర్పడటంతో కూలీలు సాగు పనులకు రావడం లేదు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే కూలీలు సైతం పనులు రావడానికి నిరాకరిస్తున్నారు. ఇక్కడి నుండి కంపెనీనైనా తరలించండి లేక మాకు మరో చోటా ఆవాసాలు కల్పించి సాగు భూములు ఇప్పించాలి. లేనిచో మునుముందు పెద్దఎత్తున ఉద్యమాన్ని చేస్తాం.

బాలయ్య, చింతలయ్య చిత్తనూరు.
మరికల్ మండలం నారాయణపేట జిల్లా

మను స్మృతి పత్రాలు దగ్ధం





నవ తెలంగాణ -మహబూబ్ నగర్

దేశంలో అసమానతలకు కారణమైన మనస్మృతి పత్రాలను కేవీపీఎస్ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ దగ్గర సోమ వారం దగ్ధం చేశారు.ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మీసాల కురుమయ్య టౌన్ అధ్యక్షులు ఏ సత్యం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1927 డిసెంబర్ 25న మహద్ చెరువులోని నీటిపై దళితులకు కూడా హక్కు ఉందని చాటి చెప్పి సమావేశం సందర్భంగా మనుస్మృతి పత్రాలను అంబేద్కర్ తగలబెట్టారు అని అన్నారు . మెజార్టీ ప్రజల హక్కులను దోచుకుని మైనార్టీ జనం సుఖభోగాలను అనుభవించడానికి మనుస్మృతి అమల్లోకి వచ్చిందని వారు అన్నారు. మనుస్మృతి దళితులు, మహిళల హక్కులను హరించిందని అన్నారు . బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ మనుస్మృతిని అమలు చేస్తుందని అన్నారు. రాజ్యాంగం దృష్టిలో పౌరులందరూ సమానమే కానీ బీజేపీ పలిత రాష్ట్రాల్లో దళితులు , మహిళలపై దాడులు,హత్యలు పెరిగిపోయాయని వారు అన్నారు. దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ చట్టాన్ని ఎతి వేయాలని ప్రయత్నం చేస్తే దళితులు ప్రతిఘటిస్తే ఉపసంహ రించు కుందన్నారు. ఎస్సీ ఎస్టి సబ్ ప్లాన్ చట్టాన్ని బిజెపి అధికారులకు వచ్చిన తర్వాత ఎత్తి వేసిందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్ కురుమూర్తి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ , కెవీపిఎస్ పట్టణ నాయకులు వేణు, భరత్, నందు పాల్గొన్నారు.

జడ్చర్ల : జడ్చర్ల మండల కేంద్రంలో గల నేతాజీ చౌరస్తా ప్రాంగణంలో (కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం , అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం , ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మనుస్మృతి పత్రాలను దగ్ధం చేశారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వ్యకస జిల్లా అధ్యక్షులు పి జగన్ , కెవీపీఎస్ నాయకులు మండల కార్యదర్శి కే శంకర్ మాట్లాడుతూ 1927 డిసెంబర్ 5న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు మహద్ చెరువు పోరాటం సందర్భంగా అట్టి నీళ్లల్లో దళితుల వాటా కూడా ఉందని చెప్పిన సందర్భంగా ఆ యొక్క మనస్మార్తి గ్రంథాల పత్రులను దహనం చేయడం జరిగిందన్నారు. అదే సందర్భంగా దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుండి బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులపై గిరిజనులపై దాడులు హత్యలు హత్యాచారాలు పెరిగిపోయాయని అటువంటి ఘటనలను నివారించే విషయంలో బిజెపి ప్రభుత్వం విఫలమయిందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాల్ చెన్నయ్య, మల్లేష్., సంఘం నాయకులు మున్నా మండల ఉపాధ్యక్షులు జయరాములు తదితరులు పాల్గొన్నారు.

యేసు క్రీస్తు చూపిన మార్గంలో మనం పయనిద్దాం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- కాంగ్రెస్ నేత సీజే బెనహర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

యేసు క్రీస్తు చూపిన మార్గంలో మనం పయనిద్దాం అని స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం పట్టణంలోని యం బిసి చర్చిలో క్రిస్మస్ పండుగ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత సంవత్సరం కంటే గొప్పగా వచ్చే సంవత్సరం మీ జీవితాల్లో సుఖసంతోషాలు నిండా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. మన కుటుంబంలోనే కాదు, సమాజంలో కూడా శాంతి , సహనం,ధర్మాన్ని కాపాడేం దుకు అనుక్షణం తపించే మనస్తత్వం కలిగి ఉంటేనే భవిష్యత్తు బాగు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేద మహిళలకు ఉచిత బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్, ఒబేదుల్లా కొత్వాల్, వరప్రసాద్ , సుదీర్ , చర్చి కౌన్సిల్ సభ్యులు శ్రీ జాకబ్, శ్రీ జెబ డేవిడ్, టైటస్ రాజ్, సిరాజ్ ఖాద్రీ, శ్రీ లక్ష్మణ్ యాదవ్, సిజె బెనహర్, డ్యానియల్ సామ్యుల్, బండ సునీల్,ప్రశాంత్, సుజయ్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : జిల్లా కాంగ్రెస్ పార్టీ మీడియాసెల్ కన్వీనర్, సీనియర్ నేత సీజే బెనహర్ ఆధ్వర్యంలో సోమవారం క్రిస్టియన్ కాలనీలోని తన నివాసంలో క్రిస్మస్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. పాస్టర్ ఏసుపాదం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే యెన్నం బెనహర్ కుటుంబసభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్రైస్తవులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యేసు క్రీస్తూ చూపిన మార్గంలో మన మందరం నడుద్దామని అన్నారు. వచ్చే నూతన సంవత్సరంలో అందరి జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, నాయకులు ఎన్పీ.వెంకటేష్, సురేందర్ రెడ్డి, బురుజు సుధాకర్ రెడ్డి, అమరేందర్ రాజు , జహీర్ అక్తర్, బెక్కరి అనిత, సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, సాయిబాబా, అబ్దుల్ హక్ తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి డాన్స్ లెసన్ గిన్నిస్ వరల్డ్ రికార్డులో నల్లమల విద్యార్థిని ప్రదర్శన

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్



తెలుగు వారి ప్రాచీన నృత్యం కూచిపూడి డ్యాన్స్ లెసన్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లోకి ఎక్కింది. హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో ఏకకాలంలో 3,783 మంది కళాకారులు కూచి పూడి నృత్యం చేసి కళా వైభవాన్ని ప్రపంచానికి చాటారు. నృత్య ప్రదర్శనలో నల్లమల ప్రాంతం అచ్చంపేటకు చెందిన కపిల వాయి రాంమోహన్, ప్రవళిక కుమార్తె కపిలవాయి శ్రేష్ఠ మోహన్‌కు అవకాశం దక్కింది. ఆదివారం రాత్రి గచ్చిబౌలి అథ్లెటిక్ స్టేడియంలో భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కూచిపూడి కళావైభవం పేరిట లార్జెస్ట్ కూచి పూడి డ్యాన్స్ లెసన్ ప్రదర్శించారు. స్టేడియం నలు మూలలా ఏడు నిమిషాలపాటు కళాకారులు నృత్యం చేస్తూ అలరించారు. నల్లమల ప్రాంత విద్యార్థిని ఈ ప్రాంతం ప్రతిష్టను చాటింది. విద్యార్థిని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లో భాగస్వామ్యమైనందుకు డీసీసీ ఉపాధ్యక్షుడు కపిలవాయి చంద్రమోహన్, ముత్యాలుచారి, విశ్వేశ్వరాచారి, రాఘవాచారి, శ్రీనివాసాచారి, బ్రహ్మాచారి, జంగాచారి, వెంకటాచారి, తరుణ్, సాయి పలువురు అభినందించారు.

నేడు అత్యవసర సమావేశం.

నవ తెలంగాణ- బాలానగర్

తెలంగాణ ప్రభుత్వం ఈనెల 28 నుండి వచ్చేనెల ఆరో తారీకు వరకు ప్రజా పాలనపై సర్పంచులకు,ఎంపీటీసీలకు,ఎంపీపీ, జడ్పిటిసి, గ్రామ కార్యదర్శులకు అవగాహన సదస్సు ఉదయం 10:30 గంటలకు మండల సమావేశం మందిరం లో సమావేశం జరుగుతుందని తెలిపారు. కల్పించనున్నట్లు ఎంపీడీవో కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ సకాలంలో హాజరై పనుల పైన సమీక్ష జరుగుతుంది.

రైతంగానికి రెండు లక్షల రుణమాఫీని అమలు చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

రైతంగానికి రెండు లక్షల రుణమాఫీని అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శిబి శివ వర్మ అన్నారు. కొల్లాపూర్ మండలం లో కొల్లాపూర్ సీపీఐ(ఎం) పార్టీ శాఖ కార్యదర్శిల సమావేశం ఎండి సలీం అధ్యక్షతన కొల్లాపూర్ లో సీపీఐ(ఎం) కార్యాలయంలో లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక హామీలు ప్రజలకు ఇవ్వడం జరిగింది. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు రుణ మాఫీ రైతుబంధు పైనే మొదటి సంతకం చేస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటికీ అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది అందరూ బ్యాంకులలో లోన్లు తీసుకోండి వచ్చిన వెంటనే డిసెంబర్ 9 తారీఖున ఒకే టైంలో రెండు లక్షల రూపాయలు రైతు రుణమాఫీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. నెల రోజులు గడిచిన నేటికీ రైతు రుణమాఫీ గురించి ఊసే ఎత్తని ప్రభుత్వం అలాగే రైతాంగానికి రైతుబంధు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు.ఈనెల 28 నుంచి ప్రజా పాలన పేరుతో గ్రామసభలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి ప్రజా సమస్యల్ని పరిష్కరించే విధంగా గ్రామసభలు నిర్వహి ంచాలని రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా ప్రభుత్వం చూడాలని వారిని ఈ సందర్భంగా ఆయన కోరారు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు చంద్రనాయక్, కిరణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్, బత్తిని రాజు, బాలు నాయక్, సంజీవ్, మధు, కార్తీక్, రాజు, పాల్గొన్నారు.



స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- ప్రజలతో ఎమ్మెల్యే " మార్పు" కార్యక్రమం



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లా పరిధిలోని అన్ని మండలాల్లో గంజాయికి బానిసలైన యువతను మత్తు వదిలించి కాపాడతామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా పరిధిలోని ఆయా మండలాలు, గ్రామాల నుంచి ప్రజలతో నేరుగా మాట్లాడేందుకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి "మార్పు" అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లాలోని ఆయా మండలాలు, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై జూమ్ వీడియో కాల్, ఫోన్ ఇన్ కార్యక్రమంలో సోమవారం నేరుగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డితో జిల్లాలో నెలకొన్న స్థానిక సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యే కు విన్నవించారు. ఖిల్లా ఘనపురం ప్రాంతంలో గంజాయి ప్రభావం ఎక్కువగా ఉందని, దీనివల్ల యువత ఎంతో నష్టపోతుందని స్థానికులు ఫోన్ ద్వారా ఎమ్మెల్యేకు వివరించారు. భూ ఆక్రమణలు కూడా చోటు చేసుకున్నాయని వాటిని అరికట్టాలని కోరారు. పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాల్లో రోడ్లకు సంబంధించిన నిర్మాణాలు జరపాలని, బస్సుల సౌకర్యం కూడా ఆయా గ్రామాలకు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, పి.హెచ్.సి లో సైతం సిబ్బందిని నియామకాలు చేపట్టాలని వారు ఎమ్మెల్యేను కోరారు. పెబ్బేర్ శ్రీరంగాపూర్లలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం మరమ్మతులు చేపట్టాలని కోరారు. రేవల్లి, గోపాల్పేట్, పెద్దమందడి మండలాల్లోని ఆయా గ్రామాల్లో సైతం రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని, పెద్ద మందడిలో ఎస్బిఐ బ్యాంక్ ఏటిఏంలు ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఇక్కడ ఉ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గ్రామం వెలుపల ఏర్పాటు చేయడం వల్ల అక్కడి ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని దీనిపై దృష్టి సారించాలని కోరారు. అంతేకాకుండా మినీ అంబులెన్స్ కూడా ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం తప్పకుండా ఆయా మండలాల్లో గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తీరుస్తుందని, త్వరలోనే సమస్యల పరిష్కరిస్తామని ఎమ్మెల్యే మేఘారెడ్డి వారికి హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వ రోడ్లు, వైద్యంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తాయని, గంజాయిని పూర్తిగా నిర్మూలిస్తామని దీనిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా సిఐ, ఎస్సైలను ఆదేశిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. క కబ్జాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతామన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కచ్చితంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే మేఘారెడ్డి హామీ ఇచ్చారు.

కార్యకర్తలకు అండగా ఉంటా..

- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



ఆత్మకూరు : కార్యకర్తలకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటానని, ఏ సమస్య వచ్చినా ఏ ఆపద వచ్చిన మీతో ఉంటానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ముందుగా కార్యకర్తలతో సమీక్ష నిర్వహి ంచారు. ఈ కార్యకమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ , మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు ,ఉపాధ్యక్షులు కోటేశ్వర్, పట్టణ అధ్యక్షులు జానకి రాములు,మున్సిపల్ కౌన్సిలర్లు పోశన్న ,రామకృష్ణ, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు గడ్డమీది శ్రీనివాసులు, విరేశ లింగం, గాడి కృష్ణమూర్తి, దండు శ్రీనివాసులు, టాంకి అంజనేయులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హనుమాన్ యూత్ కమిటీ ఎన్నిక



పెబ్బేరు : పెబ్బేరు పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో హనుమాన్ యూత్ నూతన కమిటీని సీనియర్ సభ్యులు శ్రీరామ్, గోపాలకృష్ణ, రఘువీర్ ఆధ్వర్యంలో సోమవారం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా నందిమల్ల సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షులుగా గోనెల భరత్ కుమార్, మేకల అల్లి బాబు, ప్రధాన కార్యదర్శిగా మంగరాయి మన్యం, కోశాధికారిగా సంఘనమోని శ్రీనివాసులు, సలహాదారులుగా గుడిసె నాగరాజు, మీడియా సెల్ మెడ ముని రాము, దిలీప్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హనుమాన్ యూత్ నూతన కమిటీ ఎన్నిక పట్ల యూత్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

నేడు మామిడి రైతులకు అవగాహన సదస్సు

వీపనగండ్ల : మండల కేంద్రానికి చెందిన ట్యూషన్, వెంకటరెడ్డి మామిడి తోటలో మండలంలోని ఆయా గ్రామాలలో మామిడి తోటలు నాటిన రైతులకు మంగళవారం ఉదయం 10 గంటలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని మన గ్రోమోర్ సెంటర్ మేనేజర్ సుబ్బా రాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెబ్బేరు మన గ్రోమోర్, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మామిడిలో చీడపీడల నివారణకు యాజమాన్య పద్ధతులు, ఎరువులు వాటిపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు కె.వి.కె మదనాపురం సైంటిస్ట్ సురేష్, మండల ఉద్యాన శాఖ అధికారి కృష్ణయ్య హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల మామిడి తోటల రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని కోరారు.

ఆర్టీసీ ఉద్యోగికి ఘన నివాళి



పెబ్బేరు : విధి నిర్వహణలో పనిచేస్తూ గుండెపోటుతో మృతి చెందిన ఆర్టీసీ ఉద్యోగి యుగంధర్‌కు పెబ్బేర్లో సోమవారం ఘనంగా నివాళులర్పించారు. పెబ్బేరుకు చెందిన యుగంధర్ గద్వాల ఆర్టీసీ డిపోలో కంట్రోలర్‌గా పని చేస్తూ ఆదివారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల స్నేహితులు, వివిధ పార్టీల నాయకులు, స్థానిక సుభాష్ చౌరస్తాలో నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. అందరితో కలిసిమెలిసి ఉండి మంచి పేరు సంపాదించిన యుగేందర్ మృతి పట్ల స్నేహితులు దిగ్భ్రాంతి చెందారు.

వ్యాధులపై అవగాహన



ఆత్మకూరు : ఆత్మకూరు మండల పరిధిలోని మోట్లంపల్లి ,ఆరేపల్లి గ్రామాలలో సోమవారం వికాసం భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఆత్మకూరు మండలం తిప్పడం పల్లి గ్రామ ప్రాథమిక వైద్యశాల డాక్టర్ శరత్ వివిధ సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30ఏళ్ల పైబడిన వారు హేపిటైటస్, డయాబెటిస్, పరీక్షలు నిర్వహించుకుని ఉచితంగా మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య ,వ్యవసాయ, వివిధ శాఖల సిబ్బంది, ఆయాగ్రామాల సర్పంచ్‌లు,గ్రామ కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.

తరాలు మారినా..

మారని తలరాతలు

- తరాల నుంచి గుడిసెల్లోనే ..
- దుర్భరమైన జీవనం
- ఇండ్లు ఇవ్వాలని కోరిన ఫలితం శూన్యం
- కొత్త ప్రభుత్వంలోనైనా కల నేరవేరేనా..?



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణ సమీపంలోని బాలకిష్టాపురం గ్రామ శివారులో దాదాపు 30 కుటుంబాలు గుడిసెల్లోనే జీవనం కొరసాగిస్తున్నారు. మూడు తరాలు అయినా తమ తలరాతలు మారడం లేదని, కనీసం కొత్త ప్రభుత్వంలోనైనా తమ కల నెరవేరుతుందని అక్కడి ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆత్మకూరు మండలంలోని బాలకిష్టాపురం గ్రామ శివారులో రోడ్డు పక్కనే దాదాపు 30 కుటుంబాలు గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్న వారిని నవ తెలంగాణ పరిశీలించి పలుకరించగా పలు విషయాలు వెల్లడించారు. బుడగ జంగం వారు కొందరు ఉపాధి నిమిత్తం వలసవెళ్లడం జరిగింది. ప్రస్తుతం 13 మంది, మూడు తరాల నుంచి ఇ క్కడ గుడిసెలు వేసుకుని నివసిస్తున్నామని , తమ సమ స్యలు పరిష్కరించాలని ఇదివరకు అనేక పత్రికలు, ఎలక్ట్రా నిక్ మీడియా ప్రచారం చేసిన ఫలితం లేకపోయిందని వాపోయారు . కానీ సొంత స్థలం, గూటి కోసం నోచుకోలేదు. కొందరికి సొంత స్థలం ఉన్నప్పటికీ ఇంటి నిర్మా ణానికి నోచుకోలేదని, అలాగే మరికొందరికి స్థలాలు లేక ఇతరుల గుడిసెలు వేసుకొని జీవనం కొనసా గిస్తు న్నాం. తమ దుస్థితిపై ఎన్నోసార్లు ప్రజాప్రతినిధులు, అధికా రులకు వినతి పత్రాలు అందజేసినప్పటికి ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ప్రజాప్రతినిధులు సందర్శించినప్పుడు హామీలు తప్పా ఆచరణకు నోచుకోలేదని వాపోయారు. ఇక్కడ జ్యోతిష్యులు , మూలికలతో వైద్యం నయం చేయడం వంటికి కొనసాగించేవారమని, ప్రస్తుతం కూలీ, మేకలు, గొర్రెలు, పసు సంపదను పెంచుతూ జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇదివరకు గుడిసెల సమీపంలో గల నల్లగుట్టలో స్థలం ఇచ్చుటకు ప్రయత్నాలు కొనసాగినప్పటికీ అది ఆచరణకు నోచుకోలేదని పేర్కొన్నారు.ఈ కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా తమ కల నెరవేరాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

30 ఏళ్ల నుంచి గుడిసెలోనే నివాసం..



గత 30ఏళ్లుగా గుడిసెలోనే నివసిస్తున్నాం. స్థలం కూడా లేదు. ఇతరుల స్థలంలో గుడిసె వేసుకొని నివాసం ఉంటున్నా. స్థలం కేటాయించి , ఇల్లు నిర్మించి ఇవ్వాలి. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించాలి.

– సవరమ్మ, బాలకిష్టాపురం.

దరఖాస్తు చేసుకున్న ఫలితంలేకపోయింది..



ఇదివరకు దళిత బంధు పథకానికి అవకాశం కల్పించాలని అధికారులకు దరఖాస్తు పెట్టుకున్నా. నాలుగు నెలల క్రితం ఓ అధికారి వచ్చి సర్వే నిర్వహించారు. కానీ తిరిగి ఎలాంటి సమాచారం, ఫలితం లేకపోయింది.

– కురు మూర్తి, బాలకిష్టా పురం.

ఎమ్మెల్యేకు సమస్యలను వివరిస్తా..



ప్రస్తుతం కొత్త ప్రభుత్వం ఏర్పడింది. ఇప్పుడే కొత్త ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరి గెలిచారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయి ఒకసారి పిలిపించి చూపించి సమస్యలను వివరిస్తా.

– హుసేన్ మియా, బాలకిష్టాపురం.

నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేయాలి

- నేర సమీక్షలో ఎస్పీ రక్షిత కే. మూర్తి



వనపర్తి : నమోదయ్యే ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ చేపట్టి పకడ్బందీగా ఇంటరాగేషన్ రిపోర్ట్ తయారు చేసి కోర్టు లో చార్జి వేయడం ద్వారా నిందితులకు పడే శిక్షల శాతం మరింత పెంచేందుకు పోలీస్ అధికారులు కృషి చేయాలనీ జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి పోలీస్ అధిక్షారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని పోలీస్టేషన్లలో పెండింగులో ఉన్న కేసులను వివరాలను పోలీసు అధికారులను అడిగి తెలుసుకుని పెండింగులో ఉన్న కేసులను సత్వరమే పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సమగ్ర విచారణ ద్వారా నిందితులకు శిక్ష పడేవిధంగా చేసి బాధితులకు న్యాయం చేకూరేలా అధికారులు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వివిధ రకాల అభ్యర్థనలు, ఫిర్యాదులు, సమాచారం, సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరినీ మర్యాద పూర్వకంగా ఆహ్వానించి తగు సేవలు అందించాలని అన్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ త్వరితగతిన న్యాయస్థానం ద్వారా తీర్పు వెలువడేలా చేసి శిక్షల రేటును పెంచాలని కోరారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు ఫోక్సో ఎస్సీ ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జీ షీట్ దాఖలు చేయాలన్నారు. నేరాలు జరిగే ప్రదేశాలు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రదేశాలు హాట్ స్పాట్ గా గుర్తించి పాయింట్ బుక్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్ బుక్ ను తనిఖీ చేసేటట్లు చూసుకోవాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో బాగంగా పట్టణాలలో, గ్రామాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలలో పని చేయని వాటిని గుర్తించి అందు బాటులోకి తీసుకురావాలని సూచించారు. జిల్లాలో సీసీ కెమెరాలను మరింత పెంచేందుకు వాటి గురించి ప్రజలకు అవగాహన కల్పించి, సీసీ కెమెరాలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకునేలా చూడాలని తెలిపారు. ప్రతి కేసులో నిందితులకు సంబంధించి పాపిలాన్ డివైస్ ను ఉపయోగించి ఫింగర్ ప్రింట్ తీసుకోవాలని తద్వారా భవిష్యత్లో వారు ఏ నేరం లో పాల్గొన్న గుర్తించేందుకు సులభతరం అవుతుందని అన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి అమౌంట్ బ్లాక్ అయిన ఫిర్యాదులను తప్పనిసరిగా సైబర్ క్రైమ్ కేసు నమోదు చేయాలన్నారు. గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలో సైబర్, కమ్యూనిటీ పోలీస్ అవేర్నెస్ ప్రోగ్రాం లు నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణను కలిగి ఉండాలని, బాధ్యత తో విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలోని గంజాయి డ్రగ్స్ వాటిపై నిగా పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రామదాసు తేజావత్, వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్, కొత్తకోట ఇన్స్పెక్టర్ రవిపాల్, రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జిల్లా ఎస్ బి ఎస్ ఐ జలంధర్ రెడ్డి, జిల్లాలోని స్టేషన్ ల ఎస్సై లు, ఐటీ, డీసీ ఆర్ బీ సిబ్బంది పాల్గొన్నారు.

త్యాగం, ప్రేమ, కరుణలకు ప్రతిరూపం యేసుప్రభు

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



వనపర్తిలో..

వనపర్తి : త్యాగం ప్రేమ కరుణ అహింసలకు ప్రతిరూపం యేసు ప్రభువు అని మాజీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం క్రిస్మస్ సందర్భంగా బీ.ఆర్.ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఫాస్టర్ స్టీవెన్ ప్రకాశ్, పరంజ్యోతి ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సమాజములో హింస, దోపిడీ, నియంతృత్వం పెరిగిపోయి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్న వేళ రోమన్ సామ్రాజ్యంలో బెత్లెహం గ్రామములో యేసు జన్మించి నియంతృత్వానికి చరమగీతం పలికారన్నారు. ప్రజల కష్టాలు తొలగించడానికి స్వయంగా తాను ముళ్లకిరిటాలు, కొరడా దెబ్బలు తిని శిలువ మోసి వ్యక్తిగత హింస అనుభవించి ప్రజలను కష్టాల నుండి కాపాడాడని తెలిపారు. నియంతృత్వం నశించి ప్రజా పాలన తెచ్చిన యేసు జన్మదినాన్ని ప్రపంచం అంతా క్రిస్మస్ పండుగను జరుపుకుంటున్నారని అన్నారు. ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి, బి.లక్ష్మయ్య, ఎంపీపీ కృష్ణ నాయక్, రఘుపతిరెడ్డి, జి.రాములు యాదవ్, పి.రమేష్ గౌడ్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, పురుషోత్తం రెడ్డి, కురుమూర్తి యాదవ్, కోళ్ల వెంకటేష్, చెన్నరాములు, తిరుమల మహేష్, జోగు శాంతాన్న, ఆవుల రమేష్, బండారు కృష్ణ, ప్రేమ్ నాథ్ రెడ్డి, గోనూరు యాదగిరి, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్, సర్పంచ్ వెంకట రమణ తిరుమల్, రహీమ్, నాగమ్మ, జేమీశ్, గంధం విజయ్, గులాం ఖాదర్ ఖాన్, చిట్యాలరాము, డ్యానియల్, జోహెబు, రాజోలి నిరంజన్,కడెం శేకర్,ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.


పెబ్బేరులో..

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

మదనాపురం : మదనాపురం మండల కేంద్రంతో పాటు దుప్పల్లి, కొత్తపల్లి,అజ్జకోలు, రామన్ పాడ్, నర్సింగపురం, కొన్నూర్ తదితర గ్రామాలలో సోమవారం నాడు క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులందరు ఘనంగా నిర్వహించారు. యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని చర్చీలలో కేకును కట్ చేసి పంచి పెట్టారు.అనంతరం దైవజనులు అందించే వాఖ్య సందేశాన్ని విని ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. అజ్జకోలు గ్రామంలో సీపీఎం మండల కార్యదర్శి వెంకట్రాములు,కాంగ్రెస్ నాయకులు గొల్ల శ్రీనివాసులు,ప్రజా నాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ చర్చీ పాస్టర్ దంపతులను సత్కరించి అభినందించారు. మండల,గ్రామాల ప్రజాప్రతినిధులు క్రిస్టియన్లు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయా చర్చీలలో యేసుక్రీస్తు జన్మదిన సందర్భంగా చిన్నారులు, యువతీ,యువకులు పలు వేషాలలో అలరించి నృత్యాలు చేశారు.


మదనాపురంలో..

పెబ్బేరు : సమస్త ప్రజలందరి కొరకు కరుణామయుడు, లోక రక్షకుడు, ఏసుక్రీస్తు ప్రభువు, భూలోకానికి వచ్చాడని, ప్రజల పాపాలను తొలగించాడని, దైవ సేవకులు పాస్టర్ ఇమ్మానియేల్ అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా మున్సిపల్ కేంద్రంలోని మన్నా ప్రార్థన మందిరంలో క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించారు, చిన్నారుల ఆట పాటలు, శాంతా క్లాస్ వేశాధరనలతోపాటు, కీర్తనలు పాడుతూ పరిశుద్ధాత్మ దేవుని బైబిలు వాఖ్యానుసారం ఆరాధించారు. ఆరాధన అనంతరం పాస్టర్ ఇమ్మానియేల్ మాట్లాడుతూ ప్రజలను పాపము నుండి విముక్తి చేయడానికి తండ్రి కుమార పరిశుద్ధాత్మ దేవుడు మనుషుల రూపంలో భూమి మీదకు వచ్చాడని అన్నారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు ఏ బీజ సత్యం సాగర్ పాస్టర్ ఇమ్మానులను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం క్రైస్తవ సోదరీ సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఎంఐఎం అధ్యక్షులు ఆఫ్రోజ్ ఆధ్వర్యంలో మన్న ప్రార్థన మందిరంలో క్రైస్తవ సోదరులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదర సోదరీమణులు అనితమ్మ, రిబికమ్మ, జములమ్మ, సువార్త, మెర్లిన్, రాణి, మార్తమ్మ మరియమ్మ, జో సెఫ్, నరేష్, వసంత్, రాము, కొండన్న, సుధాకర్, జయరాజు, విజయ్ పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల కేంద్రంతో పాటు గోపాల్ దిన్నె, గోవర్ధనగిరి ,తూంకుంట, కల్వరాల తదితర గ్రామాలలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చీలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పండుగ సందర్భంగా ఏర్పాటు చేసు కున్న పిండివంటలను ఆరగించారు.


పెబ్బేరులో..

మంత్రి జూపల్లిని కలిసిన మధుగని శివయాదవ్



వీపనగండ్ల : రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును హైదరాబాదులోని వారి నివాసంలో వీపనగండ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుగని, శివ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పుల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా ఆర్యవైశ్య మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ



వనపర్తి : వనపర్తి పట్టణంలో వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వనపర్తి జిల్లా ఆర్యవైశ్య మహాసభ క్యాలెండర్ ఆదివారం రాత్రి అమ్మవారి దగ్గర ఉంచి పూజలు చేశాక, క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ప్రత్యేక ఆహ్వానితులు గోనూరు యాదగిరి గుప్తా, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కల్వ రాజయ్య, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆకుతోట దేవరాజ్, పెబ్బేరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఇటుకూరి బుచ్చయ్య, డివిజన్ ఇంచార్జ్ గుబ్బ సింగయ్య శెట్టి, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు రాముని నీలేష్ ఇటుకూరి రామకృష్ణ ఉదయ్, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు కొత్తకోట ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్, ప్రధాన కార్యదర్శి పిస్సం వసంత నరేందర్, పట్టణ అధ్యక్షురాలు కలకొండ భాగ్యలక్ష్మి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి అనంత ఉమావతి, కొంపల శ్రీలక్ష్మి, ఆర్యవైశ్య సహాయనిది వైస్ చైర్మన్ కొండూరు మంజులా పురుషోత్తం, ఆత్మకూరు ఆర్యవైశ్యులు ఆలయ పూజారి చంద్ర శేఖర్ శర్మ పాల్గొన్నారు.

రొమ్ము గర్భసంచి క్యాన్సర్ల ఆపరేషన్లు సక్సెస్

నవతెలంగాణ- కొల్లాపూర్



రొమ్ము గర్భసంచి క్యాన్సర్ల ఆపరేషన్లు కొల్లాపూర్ పట్టణంలోని మమత నర్సింగ్ హోమ్ హాస్పిటల్ లో ఎమ్మెస్ జనరల్ సర్జన్ గ్యాస్ట్రో లాజి డాక్టర్ రెడ్డి దిలీప్ కుమార్ ఆదివారం ఆపరేషన్లు సక్సెస్‌గా నిర్వహించామన్నారు. కొల్లాపూర్ పట్టణ ప్రాంతంలో అనారోగ్యాలతో బాధపడుతున్న వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూల్ తెలం గాణలో మహబూబ్‌నగర్ హైదరాబాదు దూరప్రాంతాలకు వెళ్లి ఎన్నో ప్రయాసలుపడి చికిత్స పొందుతున్నారని అలాంటిది కొల్లాపూర్ పట్టణంలోనే ఆరు నెలల నుండి మన ప్రాంతంలోనే మహిళకు ఇక్కడే థైరాయిడ్ ఆపరేషన్లు కూడా నిర్వహించామని మహిళలకు డాక్టర్ ఉషారాణి అన్నారు. ఆపరేషన్ లేకుండా నార్మల్ డెలివరీ పిల్లలు కానీ దంపతులకు సరైన సూచనలు ట్రీట్మెంట్ అందివ్వబడతాయని తెలిపారు. ఈ ప్రాంతంలోని ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన ఎలాంటి శాస్త్ర చికిత్సల అయిన తమ వైద్యశాలలో నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం లభించేందుకు తాము 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటామని వారు తెలిపారు

కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ- కోడేరు



మండల కేంద్రంలోని బేతేలు గాస్పెల్ చర్చి నందు కాంగ్రెస్ నాయకుడు మిద్దె రామకృష్ణ తన సొంత ఖర్చులతో కేక్ ఏర్పాటు చేసి పాస్టర్ నవనీతం ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఏసు ప్రభువు సూచించిన సూచనలు అందరికీ ఆచరణీయమని వారు అన్నారు. అనంతరం పాస్టర్ నవనీతం మిద్దె రామకృష్ణ ను సన్మానించాడు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు ఆదిరాజు, శరత్ బాబు, రామ్ లక్ష్మణ్, బొజ్జన్న, స్వామి తదితరులు ఉన్నారు.

జర్నలిస్టుల సమస్యలకు పరిష్కారం చూపిస్తా

- అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ



నవతెలంగాణ - అచ్చంపేట

ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలబడుతూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు వార్తలు రాసి అధికారులను ప్రజాప్రతినిధులను చైతన్యం చేస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు సోమవారం పట్టణంలోని అంబేద్కర్ ప్రజా భవన్లో విలేకరులతో ముఖాముఖి చర్చ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా విలేకరులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గతం ఏం జరిగిందో నాకు అనవసరం మీరు నాతో ఏ విషయాలైనా నేరుగా కలిసి చెప్పొచ్చు ఫోన్లో మాట్లాడొచ్చు మీ సమస్యల పరిష్కారం కోసం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం వైపు ఆలోచన చేస్తా. సుదీర్ఘంగా ఇళ్లస్థలాలు కోసం జర్నలిస్టులు చేస్తున్న పోరాటాలను నేను అర్థం చేసుకున్నాను ఈసారి నియోజకవర్గ ప్రజలు నాకు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారు వారి ఆశలను హామీలను వమ్ము చేయకుండా ఖచ్చితంగా ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం కృషి చేస్తారని అన్నారు.

ఆధ్యాత్మికతతో శాంతియుత జీవనం సాధ్యం :ఎమ్మెల్యే

నవతెలంగాణ- తెలకపల్లి



ఆధ్యాత్మికతతో శాంతియుత జీవనం సాధ్యమని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమాన్ స్వాముల ఇరుముడి కార్యక్ర మంలో పాల్గొని మాట్లాడుతూ ప్రతి వ్యక్తి సహకార గుణాన్ని పెంపొం దించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా 45 రోజులు కర్ణ కఠోర దీక్షతో చేపట్టిన హనుమాన్ మాలాధారణ స్వాముల ఇరుముడి కార్యక్రమం మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో గురు స్వాముల ఆధ్వర్యంలో ఇరుముల కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇరుముడుల అనంతరం హనుమాన్ స్వాములను మండల పురవీధుల గుండా భజనలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం హనుమాన్ స్వాములు గురు స్వాములతో కలిసి మద్దిమడుగు పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయ సన్నిధానానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాముల కుటుంబ సభ్యులు బంధువులు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు భక్తులు పాల్గొన్నారు.

ఉచిత మెడికల్ క్యాంపు ప్రారంభం



నవతెలంగాణ- తెలకపల్లి

మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో హైదరాబాద్ యశోద ఆసుపత్రి వారిచే ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంపు ను సోమవారం నాగర్ కర్నూలు ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి వ్యక్తి ఆరోగ్య నియమాలను పాటించాలన్నారు. ఈ ఉచిత ఆరోగ్య క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటుచేసిన యశోద ఆసుపత్రి నిర్వాహకులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యశోద ఆసుపత్రి వైద్య బృందం, గ్రామ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

జీవో 46 ను రద్దు చేస్తాం : ఎమ్మెల్యే

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

జీవో నెంబర్ 46 ను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుందని, దాని త్వరలో రద్దు చేసే అవకాశాలు ఉన్నాయని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లాకు అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ ప్రజా భవన్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పోలీస్ అభ్యర్థి మన్నాన్ అడిగిన ప్రశ్నకు ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం వేసిన పోలీస్ రిక్రూట్మెంట్ లో చాలా ఇబ్బందులు తలెత్తాయని అన్నారు. జీవో నెంబర్ 46 ద్వారా గ్రామీణ ప్రాంతాల పోలీస్ అభ్యర్థులు ఇబ్బందులకు గురైనట్లు తెలిపారు. జియో నెంబర్ 46 గురించి మహబూబ్నగర్ నల్గొండ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. ఇట్టి విషయంపై సీఎం సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. దీనిపైన ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. ఇట్టి విషయం కోర్టులో ఉన్నప్పటికీ, ప్రభుత్వం దీని పై సానుకూలంగా స్పందిస్తూ ఉండడంతో అభ్యర్థులు ఎవరు భయాందోళనకు గురి చెంద వద్దని, 100% 46 జీవోను రద్దు చేయడం జరుగుతుందని, ఇది ప్రజా ప్రభుత్వం అని అభ్యర్థులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్వకేట్ గంగాపురం రాజేందర్, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానం



నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే భారీ మెజార్టీతో గెలుపొంది ప్రజా సేవలో పాలన సాగిస్తున్న గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కలిసి శాలువాలతో సన్మానం చేసి బోకేతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాసిరెడ్డి కళావతమ్మ, గజ్జె సైదులు గౌడ్, అమరేందర్ రెడ్డి, వంగ ప్రదీప్ రెడ్డి, రమేష్, గుద్దటి బాలరాజు తదితరులు కలిశారు.

పట్టాలెక్కిన ప్రజా ప్రభుత్వం

- ప్రక్షాళన దిశగా పాల శీతలీకరణ కేంద్రం
- 35 లక్షల రూపాయల దుర్వినియోగంపై విచారణకు ఆదేశం
- రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
- డాక్టర్ ఎమ్మెల్యే సి. వంశీకృష్ణ



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

పాల రీత్పత్తిదారుల సమస్యల పరిష్కారానికై అచ్చంపేటలోని పాలశీతలీకరణ కేంద్రాన్ని ప్రక్షాళన చేయనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు. సోమవారం నాడు అచ్చంపేట పట్టణంలోని పాలశీతలీకరణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ ఇక్కడి పాల శీతలీకరణ కేంద్రంలో అనేక రకాల ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని, ఇక్కడి పరిస్థితులు చాలా అస్తవ్యస్తంగా రీన్నాయని అన్నారు. మేనేజర్ అందుబాటులో లేరని, ఇక్కడి కేంద్రంలో అనేక అవకతవకలు జరుగుచున్నాయని అన్నారు. వెంటనే మేనేజర్‌తో ఫోన్ ద్వారా మాట్లాడి నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెసు ప్రభుత్వం పని చేస్తుందని, గౌరవనీయులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి సూచనల మేరకు పాల అక్రమ రవాణాను అరికట్టేందుకు, నిజమైన పాడి రైతులను ఆదుకునేందుకు ఇక్కడి పాలశీతలీకరణను ప్రక్షాళన చేయబోతున్నామని అన్నారు. పాల విక్రయానికి వచ్చే రైతులకు ఇక్కడ విశ్రాంతి గదులు, వసతులు కల్పిస్తామని, ఎవ్వరూ కూడా అధైర్య పడవద్దని హామీ ఇచ్చారు. రైతుల సమస్యలపట్ల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న సంఘాలపై న్యాయ విచారణ జరిపించి అక్రమాలపై తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతుల ద్వారా ఎన్నుకోబడిన సొసైటీలే నిజమైన సొసైటీలుగా పరిగణిస్తామని, బయటి వ్యక్తుల, దళారి సంఘాల అక్రమ దందాలను ఎట్టి పరిస్థితులలో రీపేక్షించేది లేదని, పాడి రైతులు నేరుగా తమ పాలను అమ్ముకునే వెసలుబాటు కల్పిస్తామని అన్నారు. పాడి రైతులు తమ సమస్యలను నేరుగా తనతో చెప్పుకోవచ్చని అన్నారు. 2018 సంవత్సరంలో గత ప్రభుత్వపు మంత్రులు, ఎమ్మెల్యే వృధా అయ్యే నీటిని తిరిగి వాడుకునేలా దాదాపు 35 లక్షల రూపాయలతో నిర్మించినా పట్టుమని 10 నెలల కాలంపాటు పని చేయక డబ్బులు వృధా చేశారని దానిపై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.



మనువాదాన్ని మట్టు పెడదాం..రాజ్యాంగాన్ని రక్షించుకుందాం





నవతెలంగాణ -కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కేవీపీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర మనుధర్మ శాస్త్ర పత్రాలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మాట్లాడుతూప్రపంచంలో ఎక్కడా లేనంతగా భారత దేశంలో సామాజిక అసమానతలను సృష్టించి, వివక్షతలకు కారణమైనది మనుధర్మ శాస్త్రమేనని అశాస్త్రీయమైన మనుధర్మాన్ని మంటల్లో దగ్ధం చేశారు. ఈ దేశ బహుజన సామాజిక వాదులంతా మనువాదాన్ని ఈ దేశ మట్టిలోనే పాతరేయాలని పిలుపునిస్తూ 1927 డిసెంబర్ 25న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మను ధర్మ శాస్త్రాన్ని మహారాష్ట్రలోని రాయగడ్ జిల్లాలో వేలాది మంది దళిత బహుజనలతో కలిసి దగ్ధం చేయడం జరిగిందన్నారు. 1950జనవరి26నుండి రాజ్యాంగం అమలులోకి రావడంతో నే చట్టం ముందు అందరూ సమానులే అనే భావం ఏర్పడింది.కానీ ఈ రాజ్యాంగాన్ని నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాజ్యాంగాన్నిరద్దు చేయడానికి శతవిధాల ప్రయత్నిస్తోందని రాజ్యాంగానికి మౌలిక పునాదులు గా ఉన్న ప్రజాస్వామ్యం, లౌకిక తత్వం ,ఫెడరలిజం సామాజిక న్యాయం వంటి వాటిని పెకిలిస్తుందన్నారు.తిరిగి మధ్యయుగాల కాలం నాటి మనుస్మృతిని ఈ దేశ రాజ్యాంగంగా ప్రవేశపెట్టజూస్తుందన్నారు.దీనివల్ల దేశం ఏమి సాధిస్తుంది మత వైషమ్యాలు పెరగడం,కులఘర్షణలు పెరగడం తప్ప సాటి మనిషిని పశువు కంటే నీచంగా చూడడం మినహా మరేమీ సాధించలేముఅన్నారు. రాజ్యాంగ రక్షణ ద్వారా దేశాన్ని కులం మతం ప్రాంతం బాషా లింగ బేధం లేకుండా ఐక్యంగా ఉంచగలం అన్నారు.కానీ ఆర్ ఎస్ ఎస్ వదలబోయే మనుస్మృతి రాజ్యాంగం దేశాన్ని విచ్ఛిన్నం చేసి ప్రజల ఐక్యతను దెబ్బతీస్తుంధన్నారు. మతోన్మాద మారణహోమాలు సృష్టిస్తున్నా యన్నారు. కాబట్టి బహుజన లోకమంతా జాగ్రత్త గా నిలబడాలన్నారు.మనుస్మృతి ని మట్టిలో పాతరేయాలన్నారు.రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు బక్క కృష్ణ అంతటి వెంకటయ్య,హనుమంతు, నరసింహ, పెంటయ్య ,రాములు తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్ : భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి ఆశయ సాధనలో భాగంగా డిశెంబర్ 25 నాడు అచ్చంపేటలోని అంబేద్కర్ విగ్రహం ముందు కుల నిర్మూలనా పోరాట సమితి ఆధ్వర్యంలో మనుధర్మ శాస్త్ర ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు ముద్దునూరి లక్ష్మి నారాయణ మాట్లాడుతూ నిమ్న జాతులు వేదాలు చదువరాదని, వినరాదని, చదివితే నాలుకలు తెగ్గేయాలని, వింటే చెవుల్లో సీసం కలిగించి పోయాలని మనుస్మృతి శాసించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాఫ్రంట్ నాయకులు ఎడ్ల అంబయ్య, తెలంగాణ నిర్వాసిత వ్యతిరేక ఫోరమ్ నాయకులు గోరటి అనిల్‌కుమార్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు సామ మాణిక్‌బాబు, జనార్దన్, పాలమూర్ అధ్యయన వేదిక నాయకులు గాజుల లక్ష్మి నారాయణ, నల్లమల కళాకారుల వేదిక నాయకులు బుడిగమల్ల మురళి, గంటల మోహన్, బుద్దిస్టు సొసైటీ సభ్యులు చంద్రశేఖర్, కులనిర్మూలనా పోరాట సమితి నాయకులు మంతటి పర్వతాలు, సురేష్‌లతో పాటు డి.టిఎఫ్. ప్రతినిధులు లక్ష్మినారాయణ, ఎంఈఎఫ్ ప్రతినిధులు రీపాధ్యాయులు మల్లేష్, దళితులు, ప్రజాస్వామిక వాదులు పాల్గొన్నారు.

ఇంటర్నెట్ షాప్ ప్రారంభం



నవతెలంగాణ- కోడేరు

మండల కేంద్రంలోని యాపచెట్టు ఉషాస్ కు చెందిన ఇంటర్నెట్ షాపును సోమవారం కాంగ్రెస్ నాయకులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్నెట్ షాప్ ద్వారా విద్యార్థులకు, రైతులకు మరియు ప్రజలకు ఇంటర్నెట్ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం, శ్రీనివాస్ రెడ్డి, పోడేండ్ల నాగశేషి, దు రెడ్డి బ్రదర్స్ సురేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మిద్దె నాగేష్, మిద్దె రామకృష్ణ, మాజీ వార్డు సభ్యుడు ఆదిరాజు, శరత్ బాబు, చామంతి రాజు, రామ్ లక్ష్మణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులను పాస్టర్ సన్మానం



నవతెలంగాణ- కోడేరు

మండల కేంద్రంలోని బేతేలు గాస్పేలు చర్చి నందు పాస్టర్ ఆది నవనీతం కాంగ్రెస్ నాయకులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ చర్చికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్ల ప్పుడూ ఉండాలని, దేవుని కృప ఎల్లప్పుడూ వారిపై ఉంటు ందని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మిద్దె రామకృష్ణ, మాజీ వార్డు సభ్యుడు ఆదిరాజు, రవీందర్ రెడ్డి, శరత్ బాబు, రామ లక్ష్మణ్, స్వామి, బొజ్జన్న, వేమయ్య తదితరులున్నారు.

ప్రేమ పేరుతో మోసగించిన ప్రియుడు..

- మరో పెళ్లికి సిద్ధమైన వైనం..
- అడ్డొచ్చిన కుటుంబ సభ్యులపై దాడి..





నవతెలంగాణ- కందనూలు

ఒంటరిగా ఉన్నావు ఇతని పెళ్లి చేసుకుంటానని అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పొలం పనుల పేరుతో శారీ కారణంగా వాడుకొని తీరా బిడ్డ పుట్టిందని పెళ్లికి నిరాకరించాడు. మరో పెళ్లికి సిద్ధమయ్యాడు. కుటుంబ సభ్యులు అడ్డువస్తున్నారని వారిపై దాడికి దిగబడ్డారు. నాగర్ కర్నూలు జిల్లా తాడూరు మండలం గోవిందాయపల్లి గ్రామంలో వెలుగు చూసింది. అదే గ్రామానికి చెందిన గిరి గింజ చేన్నయ్య పార్వతమ్మ కుమార్తె శివరాణి 20 కి గత ఏడాది వివాహం జరిగింది. మనస్పర్థల వల్ల భర్త దూరంగా ఉన్నాడు. దీంతో ఇంటివద్దనే ఉంటూ గ్రామంలో కూలి పనులతో జీవనం సాగిస్తుంది తల్లి.హైదరాబాదు వలస వెళ్లడంతో ఒంటరిగా ఉండడంతో అదే గ్రామానికి చెందిన బొంకూరి హరికష్ణతో పరిచయం ఏర్పడి తన పొలంలోకి పనికి రావాలని తనను పెళ్లి కూడా చేసుకుంటానని నమ్మించి శారీరకంగా వాడుకోవడంతో గర్భం దాల్చింది. ఈ విషయం కుటుంబ సభ్యులకు చెప్పొద్దని పెళ్లి చేసు కుంటానని నమ్మించాడు. కాన్పు లో ఆడబిడ్డ జన్మనివ్వడంతో నాకు ఎలాంటి సంబంధం లేదన్నాడు. మోసపోయిన బాధితు రాలు తమ బంధువులతో కలిసి ఏప్రిల్ 15న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. పోలీసులు విచారణలో కూడా విషయం బయటపడింది. ఆయన పెళ్లికి నిరాకరిస్తూ డీఎన్ఏ పరీక్షకు సిద్ధమయ్యాడు. ప్రియురాలికి అనుకూలంగా తీర్పు వచ్చే అవకాశం ఉందని గ్రహించిన కోర్టులో తీర్పు వెళ్ళబడే ముందు నాగర్‌కర్నూల్ మండలం మంతటి గ్రామానికి చెందిన వేరొక మహిళతో పెళ్లికి సిద్ధమయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న ప్రియురాలు బంధువులు ఎంగేజ్మెంట్ కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. అడ్డు వస్తున్న కుటుంబాల సభ్యులపై కర్రలతో దాడి చేసి పెట్రోల్ పోసి తగల బెట్టేందుకు ప్రయత్నించారు. తప్పిం చుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో మరోసారి ప్రియురాలిని తనకు పుట్టిన బిడ్డను కూడా చంపేందుకు సిద్ధమయ్యాడు. గాయపడిన వారిని నాగర్‌కర్నూల్ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సిఐ విష్ణువర్ధన్ రెడ్డి వివరణ కోరగా దోషులపై చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు.

ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలు చేస్తాం

విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



అచ్చంపేట: ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగిన ఎన్నికలలో గెలుపు ఓటములు సహజమని ఓడిపోయామని బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధైర్య పడవద్దు అండగా ఉంటారని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు భారత రాష్ట్ర సమితి నాయకులకు కార్యకర్తలకు భీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాల అనంతరం మొదటిసారి అచ్చంపేటకు వచ్చి ఆయన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తామని. ఆరు గ్యారంటీలను హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే వరకు ఉద్యమాలు చేస్తామన్నారు మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వల్ల ప్రజలు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రభుత్వ ఈ విషయాన్ని గమనించి వెంటనే ఆయా ఆర్టీసీ డిపోలలో బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. అతి త్వరలో అచ్చంపేట నియోజకవర్గం టిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత సమావేశం ఏర్పాటు చేసి కార్యచరణ ప్రకటించి ప్రజలలోకి వెళ్తామని తెలిపారు. భవిష్యత్తు కాలంలో ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలు ఉధృతం చేసి జరగబో యే వచ్చే ఎన్నికల్లో బి ఆర్ఎస్ సత్తా చాటే విధంగా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శాంతి భద్రతల పేరుతో నన్ను పోలీసులు అరెస్టు చేసి ఇబ్బందులకు గురిచేస్తారని విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడొద్దు అండగా నేను ఉంటానని హామీ ఇచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో మునిసిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ తులసి రామ్, పదరా జెడ్పిటిసి సభ్యుడు రాంబాబు నాయక్, పాల్గొన్నారు.

26 నుంచి సిపిఐ 99వ వార్షికోత్సవాలు

నవతెలంగాణ-తెలకపల్లి

ఈ నెల 26 నుండి నిర్వహించే సిపిఐ 99వ వార్షికోత్సవాలను విజేయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి వ్కేటపల్లి రవీందర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం నుంచి మండలంలోని అన్ని గ్రామాలలో వార్షికోత్సవాల సందర్భంగా సిపిఐ శాఖలు గ్రామాలలో సిపిఐ జెండా ఆవిష్కరణ చేయాలని సూచించారు. పేద ప్రజల పక్షాన, కార్మికుల పక్షాన నిలిచిన సిపిఐ పార్టీ ఉద్యమ పోరాటాలను ప్రజలకు వివరించాలని తెలిపారు.

నోటుబుక్కుల వితరణ

నవతెలంగాణ కందనూలు

జ్ఞాన వికాస భారతి పుస్తకాల వితరణ సోమవారం అందించు చిన్న సాయము భవిష్యత్తు లో ఎంతో పెద్ద సాయంగా నిలుస్తుందని జ్ఞాన వికాస భారతి ఫౌండర్ బ్రహ్మచారి పేర్కొన్నారు జిల్లా కేంద్రం లోని జ్ఞాన సరస్వతీ ఆలయ ప్రాంగణ లోని బాల లకళ్యాణ ఆశ్రమం లో ఏర్పాటు చేసిన నోటేపుస్తకాల పంపిణీ పాల్గొనీ పుస్తకాల వితరణ దాత ఉమాదేవి దంపతులని అభినందించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుధారాణి నారాయణ రెడ్డి వెంకటేశ్వర్లు ప్రచార కార్యదర్శి రాసోజు సురేంద్ర చారి కార్యదర్శి పర్వతాలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై ఎమ్మెల్సీకి వినతి



నారాయణపేటటౌన్ : ఉపాధ్యాయుల సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించి పరిష్కారం కోసం కృషి చేయాలని తెలంగాణ ప్రాంతీయ సంఘం నారాయణపేట జిల్లా శాఖ పక్షాన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి కి సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఉపాధ్యాయ ఖాళీల భర్తీ కోసం జీవో 317 ఉపాధ్యాయులకు న్యాయం చేయుటకు, పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించుటకు, పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లులను చెల్లించుటకు కృషి చేయాలని ఎమ్మెల్సీ కి వివరించారు. హైదరాబాదులో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జిల్లా శాఖ తరపున రాష్ట్ర నాయకులు మల్లికార్జున్, గుంపు బాలరాజ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేర్ కృష్ణారెడ్డి, నరసింహ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి .. చెక్కు అందజేత



వనపర్తి : వనపర్తి నియోజకవర్గం ఖిల్లా గణపురం మండలానికి చెందిన బీ.ఆర్. యస్ నాయకులు ఆకుల లక్ష్మయ్య ఇటీవల రోడ్ ప్రమాదంలో మరణించాడు. బాధిత కుటుంబానికి భారత రాష్ట్ర సమితి పార్టీ బీమా ద్వారా రూ.2లక్షల చెక్కును ఆయన భార్య ప్రమీలకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణా నాయక్, సర్పంచ్ వెంకట రమణ, మండల అధ్యక్షులు రాళ్ల కృష్ణా పాల్గొన్నారు.



మరికల్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

మరికల్ : వార్షిక తనిఖీల్లో భాగంగా నారాయణపేట జిల్లాలోని మరికల్ పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ కే.సత్యనారాయణ సోమవారం తనిఖీ చేశారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు పోలీస్‌స్టేషను పరిశుభ్రంగా ఉంచాలని, వారానికి ఒకసారి శ్రమదానం నిర్వహించాలని సూచించారు. పోలీసులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని బాధితులు ఏ సమయంలోనైన పోలీస్‌స్టేషన్‌కు వస్తే అందరికీ సమాన న్యాయం అందేలా చూడాలని, బాధితులు తీసుకు వచ్చే ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్లో ఉంచరాదని సూచించారు. ఒకవేళ ఫిర్యాదు పెండింగ్‌లో ఉంటే ఫిర్యాదుకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు బాధితులకు తెలుపుతూ ఉండాలని, ప్రజలకు పూర్తి భద్రత, భరోసా కల్పించాలన్నారు. అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో తనిఖీలు చేయాలని, అక్రమ వ్యాపారాలు చేసే వారిపై, రౌడీలు, సస్పెక్ట్స్ వారి కదలికలపై నిఘా ఏర్పాటు చేసి ప్రతిరోజు వారిని తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ లో పెండింగ్ ఫైల్స్‌ను తనిఖీ నిర్వహించి పెం డింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. వర్టికల్స్ నిర్వహణ, హెచ్ ఆర్ఎంఎస్ ఆన్ లైన్ వినియోగించు విధానం, టీఎస్ సీ ఓ పీ ఎస్ ఆన్లైన్లో కేసుల వివరాలు నమోదు తదితర విషయాలపై అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి పిటిషన్‌ను ఆన్లైన్‌లో నమోదు చేయాలని, సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. దొంగతనాల నివారణకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బ్లూ కోట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని మరియు డయల్100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘ ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు జీడి ఎంట్రీ, సిబ్బందికి రోల్ కాల్స్ నిర్వహించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ప్రజలకు సీసీ కెమెరాల పై అవగాహన కల్పించి, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని, సైబర్ నేరాల పట్ల, సైబర్ నేరగాలు చూపే మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యపర్చాలని సూచించారు. 31న జాతీయ లోక్ అదాలత్ ఉన్నందున బాధితులు ఎవరైనా ఉంటే వారికి అవగాహన కల్పించి రాజీ కుదుర్చుకునే విధంగా చూడాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజేందర్, ఎస్సైహరిప్రసాద్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువత రాజకీయాల్లోకి రావాలి

- ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి



నారాయణపేటటౌన్ : యువత రాజకీయాల్లోకి రావాలని, యువత తోనే అభివృద్ధి సాధ్యమని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. యువత తలచుకుంటే సాధ్యం కానిది ఏమి లేదని అన్నారు. సోమవారం జిల్లా కేంద్రానికి చెందిన శివన్న సైన్యం సభ్యుడైన జరంగ్ రాము జన్మ దిన వేడుకలు స్థానిక సివిఆర్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు.పార్టీ కార్యకర్త అయిన జరంగ్ రాము జన్మ దినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి కేక్ కట్ చేసి యువ కార్యకర్తలలో కొత్త జోష్ నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణపేట నియోజకవర్గం నుంచి తనను ఎమ్మెల్యేగా గెలిపించడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. తన విజయంలో యువత పాత్ర కూడ ఎంతో కీలకంగా ఉందన్నారు. తను కూడా యువ నాయకురాలినేననిఅన్నారు. నియోజకవర్గంలో యువతకు ఉపాధి కల్పించేందుకు శాయ శక్తులా కృషి చేస్తానని అన్నారు. యువత తో పాటు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తానని పేర్కొన్నారు. అయితే జన్మ దినాన్ని జరిపించిన ఎమ్మెల్యే పర్ణిక రెడ్డికి జరంగ్ రాము ఎమ్మెల్యే చిత్ర పటాన్ని జ్ఞాపికగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్, కౌన్సిలర్ సలీం, పార్టీ సీనియర్ నాయకులు వకిల్ సంతోష్ కుమార్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కోట్ల రవీందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు వెంకు గౌడ్, మాజీద్ పాష, మైనార్టీ నాయకులు మైనొద్దీన్, శివన్న సైన్యం సభ్యులు బండి ఆనంద్, కుర్వమనోజ్, అభిలాష్,హర్ష,జిన్గేరి మనోజ్, కళ్యాణ్ పాల్గొన్నారు.

కారు, ద్విచక్ర వాహనం ఢీ.. వ్యక్తి మృతి





నారాయణపేటటౌన్ : కారు, ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం పిడెంపల్లి గ్రామ స్టేజి దగ్గర సోమవారం చోటుచేసుకుంది. పిడంపల్లి గ్రామానికి చెందిన సుదర్శన్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. ఆయన కొడుకు సాయి రెడ్డి కాలు విరిగింది. తండ్రి కొడుకులు ద్విచక్ర వాహనంపై వెళ తున్న క్ర మంలో కారు ఢీకొట్టడంతో సుదర్శన్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. పిడంపల్లి గ్రామం నుంచి మెయిన్ రెడ్ కు వస్తున్న సమయంలో ఘటన చోటు చేసుకుంది. గాయపడిన సాయి రెడ్డిని గ్రామస్తులు నారాయణపేట జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమో దు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మిగతా వివరాలు తెలియాల్సి ఉంది.

నాగం తిరుపతిరెడ్డిని ఆశీర్వదించిన మాజీ మంత్రి దంపతులు



వనపర్తి : బీఆర్ఎస్ నాయకులు నాగం తిరుపతిరెడ్డి జన్మదినం సంద ర్భంగా హైదరాబాద్లోని ఆయన నివాసంలో జరిగిన జన్మదిన వేడుకలలో మ్మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, వారి సతీమణి వాసంతిలు పాల్గొని తిరుపతిరెడ్డి దంపతులను సోమవారం ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నాగం వ్యాపారంలో ఎదిగిన విధంగానే రాజకీయంలో కూడా ఎదగాలని ఆకాంక్షించారు. ఆ భగవంతుడు వారికి ఆయు రారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలిగించాలని దీవించారు. ఈ సంద ర్భంగా నాగం తిరుపతిరెడ్డి రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

ఈ నెల 28 నుంచి జనవరి 6వరకు..

ప్రజాపాలన



- కలెక్టర్ కోయా శ్రీ హర్ష
- ప్రజాపాలనలో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ

నారాయణపేటటౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీలలో 5 పథకాల అమలు కోసం డిసెంబర్ 28 నుంచి జనవరి 6, 2024 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దారులు, ఎంపీడీఓ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన నిర్వహణపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. డిసెంబర్ 28వ తేదీ నుంచి జనవరి 6,2024 వరకు ప్రతిరోజు ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా గ్రామసభలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని, అలాగే మండలానికి ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు తెలిపారు. ప్రజాపాలనలో భాగంగా ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం12 గంటల వరకు ఒక గ్రామ పంచాయతీలో, మధ్యాహ్నం 2 నుంచి 6 గంటల వరకు మరో గ్రామ పంచాయతీలో, మున్సిపల్ వార్డులలో సైతం కార్యక్రమాన్ని నిర్వహించి అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని, ఈ దరఖాస్తులన్నింటిని డిజిటలైజ్ చేయడం జరుగుతుందని, దరఖాస్తులు స్వీకరించిన తర్వాత రిజిస్టర్లో నమోదు చేసుకొని, దరఖాస్తుదారులకు రసీదు సైతం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమ నిర్వహణకు మండలంలో తహసీల్దార్ అధ్యక్షతన ఒక బృందాన్ని, ఎంపీడీవో అధ్యక్షతన మరో బృందాన్ని ఏర్పాటు చేయాలని, మండలాలలో ఎక్కువ గ్రామ పంచాయతీలు ఉంటే ఎక్కువ టీములు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 26 మధ్యాహ్నం12 గంటల్లోగా గ్రామాల వారీగా ప్రజా పాలన షెడ్యూల్ సమర్పించాలని ఆదేశించారు.గ్రామసభల నిర్వహ ణలో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డు లలో ముందుగానే ప్రజలకు అవగాహన కల్పించేందుకు టాం టాం వేయించాలన్నారు. ముందుగా రూపొందించిన దరఖాస్తులను లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని, ఇంటికో దరఖాస్తు చొప్పున ఇవ్వాలని, 6 గ్యారెంటీలకు సంబంధించి లబ్ధిదారులకు ఏమి అవసరం ఉందో దరఖా స్తులో నింపి సిద్ధంగా పెట్టుకునేలా లబ్ధిదారులకు చెప్పా లని, అనంతరం దరఖాస్తులను తిరిగి తీసుకోవాలని చె ప్పారు. గ్రామసభలో ప్రతి టీం లో 4 నుంచి 6 మంది సిబ్బందిని నియమించాలని , 3 నుంచి 6 కౌంటర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామసభ అయి పోయిన తర్వాత గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రతిరోజు గ్రామంలో మిగిలిపోయిన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలోని ఆయా వార్డులలో సైతం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరి ంచాలని అన్నారు. మేజర్ గ్రామాల్లో ఎక్కువ కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించాలన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ప్రజలకు ఆయా పథకాల గురించి ముందే వివరించాలని, గ్రామసభ నిర్వహణ సందర్భంగా లబ్ధిదారులకు తాగునీరు, షామియానాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయతీ వద్ద ప్రాథమిక చికిత్స శిబిరం ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉన్న లక్ష న్నర కుటుం బాలలో లక్ష కుటుంబాల నుంచి దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ఎలా ంటి సెలవులు ఉండవని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేసే బాధ్యత అసెంబ్లీ నియోజకవర్గాలు,మండల ప్రత్యేక అధికారులపై ఉంద న్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో రామ్ చందర్, డిఆర్డిఓ గోపాల్ నాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా పంచాయతీ అధికారి మురళి, జెడ్పీ సీఈఓ, మండలాల ప్రత్యేక అధికారులు ,తహసీల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- చర్చీలలో ప్రత్యేక ప్రార్థనలు
- వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు
- పండుగ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు
- క్రిస్మస్ కిట్ల పంపిణీ



మరికల్‌లో..

మరికల్ : మండల పరిధిలోని ప్రజలకు సంక్షేమ పాలన అందించి వారి అభివృద్ధికి కృషి చేస్తానని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి కృతజ్ఞత సభలో అన్నారు. సోమవారం మరికల్ మండలంలో ఉదయం తీలేరు గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిలో క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ కిట్లు పంపిణీ చేశారు. అనంతరం మరికల్ మండల కేంద్రంలో మరికల్–ఆత్మకూరు రోడ్డు సమీపంలో గల సూర్యచంద్ర కన్వెన్షన్ హాల్లో కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ఓట్లేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలకు అతీతంగా నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా, 6 గ్యారంటీలను ప్రతి ఒక్కరూ లబ్ధి పొందేవిధంగా కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండి పేద ప్రజలకు అందే విధంగా చూడవలసిన బాధ్యత ఉన్నదని తెలిపారు. ముందుగా మండల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకు పూలమాల, శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గోపాలు ,కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బెలగంది వీరన్న, ధన్వాడ పి ఎ సి ఎస్ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విన్నతమ్మ, రాకొండ మాజీ సర్పంచ్ నరహరీ , కాంగ్రెస్ పార్టీ నాయకులు జె మల్లయ్య, కే మహేష్, నాయకులు గొల్ల కృష్ణయ్య, గొల్ల రాజు, బైసన్ రఘు, పట్టణ అధ్యక్షులు హరీష్, జంగిడి రవి, తాటికొండ ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి , కే డి ఆర్ 449 భూ సంరక్షణ కమిటీ సభ్య, కుర్వ రఘు, ఎక్లాస్పూర్ బండారి మల్లేష్, శ్రీకాంత్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు , వెంకటాపూర్, ఇబ్రహీంపట్నం ,ఎలిగేండ్ల, మధ్వార్, పుసల్ పడ్, రాకొండ, పసుపుల, తీలేరు, పెద్ద చింతకుంట, జిన్నారం, చిత్తనూర్, ఎగ్లెస్పూర్, కన్మనూర్, గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ : క్రిస్మస్ పండుగ సందర్భంగా ధరూర్ మండలంలోని మర్లబీడు ,ధరూర్‌లోని చర్చీలలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరై క్రిష్టియన్ సంఘ పెద్దలతో కలిసి కేక్ కట్టింగ్ చేశారు. క్రిస్మస్ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం క్రిష్టియన్‌లకు దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రైస్తవ ప్రజలు కరుణ, దయ నుంచి ప్రేరణ పొందాలని అన్నారు. ముందుగా క్రిష్టియన్ సోదర లసోదరిమణులకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ రాష్ట్ర నాయకులు గంజిపేట్ శంకర్, శ్రీనివాస్ గౌడ్, జమ్మిచేడు ఆనంద్, మాజీ సర్పంచ్ జయన్న, అజయ్, ఏఫోన్, దేవన్న, మోహన్, వెంకటేష్, తిమ్మరెడ్డి, రవీందర్ రెడ్డి, బ్రహ్మేశ్వర్ రెడ్డి, మహిమూద్, ఇలియాస్, గంజిపేట్ రాము, మోహన్ యదవ్, కురుమన్న, ఇసుక పరుశ తదితరులు పాల్గొన్నారు.

గట్టు : క్రిస్మస్ వేడుకల్లో భాగంగా మండలంలోని బల్గెర , మాచర్ల గ్రామాల్లోని చర్చీలలో క్రైస్తవులు సోమవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కేక్ కటింగ్ చేసి పాస్టర్ కి కేకును తినిపించి ప్రజలందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కు శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి ఘనంగా సత్కరి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో ప్రతి ఒక్కరూ జరుపుకునే పండగ క్రిస్మస్ అని తెలిపారు. నిస్సహాయుల పట్ల కరుణ, అవధులులేని త్యాగం, శాంతియుత జీవనం.. క్రీస్తు జీవితం మానవాళికి ఇచ్చిన మహోన్నతమైన సందేశాలు అని అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని క్రీస్తు పుట్టిన సంవత్సరం నుంచి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్ల జీవించాలని మనస్ఫూర్తిగా ఆ ప్రభువును వేడుకుం టున్నట్లు తెలిపారు. పేదల కోసం కేసీఆర్ సహకారంతో ప్రతి గ్రామంలో చర్చీల వద్ద వివాహ వేడుకలు జరుపు కోవడానికి కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బంబు రామన్ గౌడు, ఎంపీపీ విజయ్ , జెడ్పీటీసీ బాసు శ్యామల, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, సర్పంచులు సంఘం మండల అధ్యక్షుడు హనుమంతు నాయుడు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఆనంద్, బీ ఆర్ఎస్ నాయకులు ఆలీ, సురేష్, రామకృష్ణ నాయుడు, నర్సింహులు , సంఘపెద్దలు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అయిజ : అయిజ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ హాస్పిటల్స్‌లో, యాచకులకు, అనాథలకు, యేసుక్రీస్తు పుట్టిన (క్రిస్మస్) పర్వదినాన్ని పురస్కరించుకుని పండ్లు,బ్రెడ్డు పంపిణీ చేశారు. యేసుక్రీస్తు పుట్టినరోజు సందర్భంగా అయిజ జెడ్పీహెచ్.ఎస్ 10వ తరగతి 2009 బ్యాచ్ పూర్వ విద్యార్థులు అయిజలోని హాస్పిటల్స్‌లోని రోగులకు, రోగుల సహాయకులకు, అయిజ పరిసరాల్లో యాచకులకు, అనాధలకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఇలా ప్రతి క్రిస్మస్ కు పేదలకు సహాయం చేస్తున్నామని పేర్కొన్నారు. మేము ఇలాంటి కార్యక్రమాలు మొదలు పెట్టి దాదాపు 6వ సారి అని, ఇంకా చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇలా ఒకరికొకరు యేసు క్రీస్తు లాగా (యేసుక్రీస్తు లేని వారికి ఎలాగైతే సహాయం చేశారో అలాగే) మనం కూడా ఇతరులకు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యా ర్థులు చంటి, నక్క చంద్రశేఖర్, ప్రేమరాజు యాపదిన్నె, భాష, దేవదానం, రాజు, ఉదయ్ కుమార్ , నక్క ప్రవీణ్ , మహేష్ ప్రసాద్, రాజేష్, ప్రశాంత్, జాషువా తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లి : పాపులను క్షమించడానికి ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చాడని దైవ సేవకులు చర్చీల్లో ప్రత్యేకంగా బోధించారు. ఏసుక్రీస్తు జన్మదినోత్సవం సందర్భంగా క్రైస్తవులు ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక కూటములతో ప్రార్థనలు చేసి ఏసుప్రభు పుట్టుకపై వివరించారు క్రైస్తవులుప్రత్యేకంగా చర్చిలను ప్రత్యేకంగా అలంకరించారు. ఉండవల్లి మండలంలోని ప్రతి గ్రామ పంచా యతీలోనూ క్రైస్తవులకు దుస్తుల పంపిణీ చేసి ప్రభుత్వం పరంగా సౌకర్యాలు అందేవిధంగా చూస్తున్నట్లు బోధకులు తెలిపారు. ఈకార్యక్రమంలో దైవ సేవకులు , సంఘ కాపరులు , క్రైస్తవసోదరులు పాల్గొన్నారు.



గట్టులో..



ధరూర్‌లో..



అయిజలో..

అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్ట ఆంజనేయులు



వనపర్తి : అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు చేపట్టిన సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ వనపర్తి జిల్లా కమిటీ సమావేశం శారద అధ్యక్షతన సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగిస్తూ గత ప్రభుత్వం సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే నూతన ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని, అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు కార్యాలయాల దగ్గర ప్రాజెక్టు మీటింగులు సెక్టార్ మీటింగ్లో వలె మండలాల వారిగా జరపడం సరైనది కాదని, గతంలో వలే ప్రాజెక్టు మొత్తం ఒకే రోజు సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ ప్రాజెక్టు మీటింగ్లకు సరిపడా వసతులు కల్పించాలన్నారు. 50, 60 ఏళ్ళ వయసు ఉన్నవాళ్ళు అంగన్వాడీ టీచర్లు ఉన్నారని, మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్నారని, అలాంటి వారికి కూడా కింద కూర్చోవడం రోజంతా సమావేశం జరుపుకోవడం చాలా ఇబ్బంది పడుతున్నారని గుర్తు చేశారు. కాబట్టి అవసరం ఉంటే నెలకోసారి ఫంక్షన్ హాల్ అయిన మాట్లాడి లేదంటే పెద్ద ఆఫీసు తీసుకోనై న ఏర్పాటుచేసి సమావేశము జరపాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు 24 రోజుల సమ్మె కాలం వేతనాలు వెంటనే చెల్లించాలని, రెండో పీఆర్సి , ఐ ఆర్, అంగన్వాడి ఉద్యోగులకు వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. రెండో పీఆర్సి ఫైనల్ చేసేటప్పుడు పేస్కేలు కనీస వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. రిటర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు రెండు లక్షలు, హెల్పర్లకు లక్ష ,ఆసరా పెన్షన్ 60 సంవత్సరాలు దాటిన వారికి విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్య దర్శి నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బి కవిత, వనపర్తి ప్రాజెక్టు కార్యదర్శి సుమతి, పెబ్బేరు ప్రాజెక్టు అధ్యక్షులు రాధా, ఆత్మకూరు ప్రాజెక్టు నాయకులు శారద, వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శి భాగ్యలక్ష్మి,జిల్లా కమిటీ సభ్యులు విజయ, శాంతా బాయి, లలిత, మహేశ్వరమ్మ నిర్మల పాల్గొన్నారు.



మొక్కుబడి చెల్లించిన నాయకులు

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మక్తల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి ఎమ్మెల్యే కావాలని ఇదివరకు మొక్కుకున్నారు. ఆ మొక్కులో భాగంగా సోమవారం కర్ణాటక రాష్ట్రంలోని యాదగిరి జిల్లా గురుమిట్‌కల్‌లో నాగులమ్మ తల్లి గుడిలో మొక్కుబడి చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఆత్మకూరు మాజీ మండలాధ్యక్షులు రహమతుల్లా, మెకానిక్ శంషీర్, గ్రినెట్ దస్తగిరి ,గౌస్ , గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సహాయం

వనపర్తి : వనపర్తి జిల్లా గోపాలపేట మండలం మండల కేంద్రానికి చెందిన కురుమయ్య బైక్ యాక్సిడెంట్ కు గురై కాలు విరిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ఏఐపిసి డాక్టర్ ఆదిత్య రెడ్డి 4000 రూపాయల ఆర్థిక సాయం అందజేసి పెద్ద మనసును చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల ప్రవీణ్ కుమార్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు దేవరాజ్ యాదవ్, గోపాల్పేట టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు,టౌన్ ఉపాధ్యక్షులు ఆటో లక్ష్మణ్, ఎంగరిగాల్ల రాములు, బంగారు గళ్ల విష్ణు, రాజు, తెలుగు లక్ష్మణ్ , పర్వతాలు , మంగదొడ్డి రాజు ,మేస్త్రీ శివన్న ,ఎండీ హసన్ ఎరుకల కురుమయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణ పేట
మంగళవారం | డిసెంబర్ 26,2023 | www.navatelangana.com




వనపర్తిలో..

ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

క్రైస్తవ సోదరులు ఆ గ్రామాల లోని చర్చిల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని కేకులు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా క్రైస్తవ సోదరులు ఉత్సవంగా నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు ,వివిధ పార్టీల నియకులు ,ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.


తిమ్మాజిపేటలో..

నవతెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలోని ఎంబిచర్చి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ వి ఎస్ భాస్కర్ ముఖ్య సందేశకులుగా మాట్లాడుతూ క్రీస్తు పుట్టుకను గురించి సందేశాన్ని అందించారు. పాపులను రక్షించులపై ఏసుక్రీస్తు ఈ లోకంలోకి వచ్చాడని అన్నారు. . ఈ కార్యక్రమంలో ఎంబి చర్చి చైర్మన్ జోసెఫ్, వైస్ చైర్మన్ సంపత్ కుమార్, సెక్రటరీ. సంపత్ కుమార్, సంఘ పెద్దలు ఎలియా , విజయ్ కుమార్, దయానంద్, హనీ, సామెల్, ప్రదీప్ కుమార్, దాని జయసింహ, మహిళలు, పాల్గొన్నారు.

తాడూర్ :మండల పరిధిలోని తాడూరు యాదిరెడ్డిపల్లి అంతారం తిరుమలాపుర గ్రామాలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలోపాస్టర్జాన్ స్వామి రాంప్రసాద్ ప్రభాకర్ చిన్నారులు పాల్గొన్నారు.

వెల్దండ : వెల్దండ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని రాచూర్ , గుండాల కొత్ర తదితర గ్రామాలలో సోమవారం మేరి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు ఆ గ్రామాల లోని చర్చిల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని కేకులు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పాస్టర్లు , రాజు, పురాన్, రాములు ,బాబు తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : ప్రతి ఒక్కరూ శాంతి సహకార గుణాలతో మెలగాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. సోమవారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మండల కేంద్రంలోని సి జి ఎం చర్చిలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు క్రిస్టియన్ సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు అదేవిధంగా మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యేసు క్రీస్తు మానవాళికి తన ప్రాణాన్ని అర్పించి తిరిగి సజీవునిగా లేచిన దేవుడని ఆయన పుట్టుక ప్రపంచం మొత్తం వేడుకలు జరుపుకుంటారని క్రీస్తు చూపించిన ప్రేమ బాటలో అందరూ నడవాలని పాస్టర్స్ కోరారు. అనంతరం చిన్నపిల్లలు యేసు పుట్టుకలోని పరమార్ధాన్ని డాన్స్ ద్వారా తెలియజేసారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి తో పాటు, ప్రజా ప్రతినిధులు, ఎంపీపీ, గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, స్నేహితులు బంధువులు అధికారులు క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ గోవర్ధన్, ఎక్సిబా, కాంతయ్య, రెడ్డపాకుల బాబు, ఆంజనేయులు, విద్యాసాగర్ పరమేష్, కొమ్ము అనిల్ కుమార్, మల్లేష్ ,స్టీవెన్, బెంజమిన్ జోసెఫ్ ,సత్యం,ఆంద్రోస్, ఏలిషా ప్రశాంత్ ,వరకుమార్, శేఖర్, మల్లేష్, లలితమ్మ మహేశ్వరి కవిత రూప పద్మ పార్వతమ్మ ఇమ్మానుయేల్, జాన్ రవి, భరత్ కాంతు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి : నియోజక వర్గంలోని క్రిస్టియన్లు అందర్నీ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో మీకు సంబంధించిన ప్రభుత్వ పథకాలలో వనపర్తి నియోజకవర్గం ముందు వరుసలో నిలబెట్టినందుకు ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలోని బాల్నగర్ లో గల ఎంబి చర్చ్, ఇందిరా కాలనీలోని న్యూ జెర్సాలెం చర్చిలో సోమవారం సాయంకాలం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మొదటగా కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ క్రిస్టియన్ సోదరులు తమకున్న సమస్యలతో ఇబ్బంది పడకుండా ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని వీలైనంత తొందరగా సమస్యలు పరిష్కరించి మీకు అండగా నిలబడతానని ఆయన వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు మరియప్ప స్టీఫెన్లతో పాటు చర్చి పెద్దలు సాల్మన్ శ్రీను వాసంత్ అంజనేయులు ఎంబి చర్చ్ చైర్మన్ పిడి సుకన్య సెక్రటరీ రోనాల్డ్ ట్రెజర్ కళానందం జయ ఆనంద్ ఎర్నస్ట్ రవికుమార్ పాస్టర్ ఉదయ్ కుమార్ జేవియర్ కౌన్సిలర్లు వెంకటేష్ విభూది నారాయణ మాజీ కౌన్సిలర్ కమలమ్మ ప్రేమలీల చీర్ల సత్యం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్ బొంబాయి మన్నెం జీటి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : తిమ్మాజిపేట మండలంలో వివిధ గ్రామాలలో క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంతో పాటు గుమ్మకొండ, బుద్దసముద్రం, మరికల్ అవంచ గ్రామాల్లో క్రైస్తవులు చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండల కేంద్రంలో ఉన్న హెూలీషాలేం చర్చీలోపాస్టర్ నవీన్ కుమార్ భక్తులకు క్రైస్తవ సందేశం అందించారు. ఏసు శాంతి, ప్రేమ కోరుకున్నారనివివరించారు. ఈ కార్యక్రమంలో సంఘస్తులు దేవదాస్ బాలయ్య దానం బాలరాజు సురేందర్ రవి బెన్నీ ప్రసాద్ విజయ్ తదితరులు వున్నారు సంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుచకుల్లా రాజేష్ రెడ్డిక్రైస్తవ సోదరులు అందరూ సంతోషంతో క్రిస్మస్ పండుగ నిర్వహించుకోవాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో ఉన్న హెూలీషాలేం చర్చలో సోమవారం రాత్రి క్రిస్మస్ పండుగ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్నారు. క్రీస్తు పుట్టిన రోజున క్రైస్తవ సోదరులు అత్యంత ఘనంగా క్రిస్మస్ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనీ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఏసుక్రీస్తు కు ప్రార్థనలు చేయాలని క్రైస్తవులను కోరారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఎంపిటిసి లీలావతి నాయకులు వెంకటరామిరెడ్డి శ్రీనివాస్ వివేక్ రెడ్డి ,బహుదూర్ ,దానం బాలరాజు లక్ష్మినారాయణ ,లింగం దామోదర్ రెడ్డి ,భాస్కర్ రెడ్డి, ముబారక్ తదితరులు ఉన్నారు.

ఊరుకొండ : ఊరుకొండ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఊరుకొండ పేట, జకినాలపల్లి, జగబోయినపల్లి, రాచాలపల్లి, తదితర గ్రామాలలో క్రైస్తవ సోదర సోదరీమణులు క్రిస్మస్ వేడుకలు కన్నుల పండుగగా జరుపుకున్నారు. సోమవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయా గ్రామాల క్రైస్తవులు నూతన వస్త్రాలు ధరించి ప్రార్థన మందిరాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ కృపయ్య మాట్లాడుతూ.. లోక రక్షకుడు ఏసుక్రీస్తు పాపులను రక్షించుటకు లోకానికి వచ్చాడని.. క్రీస్తు జన్మదినంపై వివరించారు. ప్రతి ఒక్కరూ నీతి, శాంతి, కరుణ, ప్రేమ, జాలి, దయ కలిగి జీవించాలని.. యేసయ్య బాటలో పయనించాలని సూచించారు. కార్యక్రమంలో రేవరెండ్ పి.పి.కృపయ్య, సుజ్ఞానం, యాదయ్య, దేవయ్య, ఇజ్రాయిల్, ప్రమోద్, ప్రసాద్, పరంజ్యోతి, ధార రాజు, ప్రభు, భాస్కర్, గోపాల్, క్రైస్తవులు, తదితరులు పాల్గొన్నారు.


ఊరుకొండలో..










వెల్దండలో..


కందనూలులో..


తాడూరులో..


తెలకపల్లిలో..

దళితుల కిచెన్ హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

- దళిత హక్కుల పోరాట సమితి

నవతెలంగాణ- తాడూరు

దళితులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలి డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ అన్నారు. ఎన్నికల ముందు ప్రభుత్వం దళితులు బడుగు వర్గాలు ఇతర ప్రజానీకానికి ఇచ్చిన హామీలను అమలుపరచాలని దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రజలు మార్పు కోరుకుని ఎన్నో ఆశలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం జరిగిందని వారి ఆశలను ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉన్నదని ఆయన అన్నారు తాడూరు మండల కేంద్రంలో దళిత హక్కుల పోరాట సమితి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్ము భరత్ మాట్లాడుతూ యాసిన్ సీజన్ రైతు సహాయం డబ్బులు నేటికీ రైతులకు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన చెప్పారు. 15వేల రైతు సహాయం ఏమైందని రైతులు ఆందోళనలో ఉన్నారు. కనీసం ఎకరానికి 5000 చెప్పు నాయనా సహాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రైతులు విత్తనాలు ఎరువులు అప్పు తీసుకొని నాన్న కష్టాలు పడుతూ యాసింగ్ సీజన్ వ్యవసాయాన్ని ప్రారంభించారని చెప్పారు. 500 కే గ్యాస్ సిలిండర్ తక్షణమే అమలు పరచాలని నేడు 1100 కట్టే స్థితిలో ప్రజానీకం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గత ప్రభుత్వం ఆపివేసిన ఎస్సీ కార్పొరేషన్ రుణాలను తక్షణం లబ్ధిదారులకు అందజేయాలని, ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు అట్లాగే ఇతర ఖాళీ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగులకు ఉపాధి ఇప్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న అంటరానితనం కుల వివక్షత ఇతర సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు ఈ ప్రభుత్వం అస్పృశ్యత నిర్మూలన కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలని అధికార యంత్రాంగాన్ని భాగస్వాములు చేస్తూ ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయాలని ఆయన కోరారు. అలాగే కులాంతర వివాహాలు చేసుకున్న జంటకు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఆర్థిక సహాయం తో పాటు పక్కా ఇల్లు కట్టించి ఇవ్వాలని ఆయన కోరారు. దళిత బంధు గత ప్రభుత్వం కొద్దిమందికి చేతులు దులుపుకున్నది పథకం పేరు మార్చి అయినా సరే లబ్ధిదారులందరికీ అర్హత కలిగిన ప్రతి దళిత కుటుంబానికి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు దళిత కుటుంబానికి రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందించాలన్నారు. తక్షణమే విద్యుత్ అధికారులను బిల్లులు వసూలు చేసే విధానాన్ని నిలిపివేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రతి దళితునికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించాయి ఇవ్వాలని లేదా కట్టుకున్న వారికి ఆరు లక్షలు ఇవ్వాలని కోరారు. రేషన్ కార్డులు అలాగే వితంతు వృద్ధాప్య పింఛన్లు అందరికీ ఇవ్వాలని ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పినట్టుగా పెంచి పింఛన్ 4000 ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ నాయకులు రాముివెంకటయ్య మశన్న బంగారయ్య, శివుడు స్వామి అంజి మహేష్ తదితరులు పాల్గొన్నారు

క్లాస్మేట్ క్లబ్ అచ్చంపేట డివిజన్ నూతన కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నిక

- నూతన అధ్యక్షునిగా పెద్ది మురళి



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

క్లాస్మేట్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సోమవారం నాడు అచ్చంపేట పట్టణంలో క్లబ్బు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షునిగా పెద్ది మురళి, ప్రధాన కార్యదర్శిగా ఓరుగంటి సాయి ప్రసాద్, కోశాధికారిగా కొత్ర రమేష్, ఉపాధ్యక్షునిగా జూలూరి ప్రదీప్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులను శాలువాతో సన్మానించారు. అనంతరం నూతన కమిటీ ముఖ్య అతిథిగా విచ్చేసిన క్లాస్మేట్ క్లబ్ ఫౌండర్ వాస రాఘవేందర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లాస్మేట్ క్లబ్ ఫౌండర్ వాస రాఘవేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి నరేష్, గోపాల్ నాయక్, క్లాస్మేట్ క్లబ్ సభ్యులు పొల సాయిరాం, గార్లపాటి పాండురంగం, కపిలవాయి విశ్వేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులు జనంతోకిటకిట

- జనం లేక ఆగిన ఆటో సర్వీసులు.

నవతెలంగాణ బాలానగర్.

ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీ పథకాలను ప్రవేశపెట్టడంతో మొదటిగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యము కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి గద్దెనెక్కింది మహిళలకు ఉచిత ప్రచారం చెప్పటంతో మహిళా మణులు ఆటోలను వదిలి బస్సులోనే ప్రయాణం చేస్తున్నారు .దీంతో బస్సులన్నీ నగరంలో. జిల్లాలలో. గ్రామాలలో ఎక్కడికక్కడ ఆటోలో నిలిచిపోతున్నాయి బస్సుల్లో జీరో టికెట్టుతో మహిళలు ఎక్కడంటే అక్కడ తిరుగుతూ ఉన్నారు .అసలు బస్సులోనే జనమే జనం గతంలో పండగల సీజన్లకు వెళ్లినట్లుగా నేడు మహిళలు బస్సుల నిండా వెళుతున్నారు ఉచిత ప్రయాణంతోప్రతిరోజు గ్రామాల నుంచి జాతీయ రహదారి వరకు జనాలను చేరవేసే ఆటోలు జాతీయ రహదారి పైన తిరిగే ఆటోలు జనం లేక బస్టాండ్ లోనే నిలిచిపోతున్నాయి మా పరిస్థితి ఏందని ఆటో డ్రైవర్ ఆందోళన చెందుతున్నారు. మా పరిస్థితి ఏమిటని ఆటో డ్రైవర్ పలుచోట్ల ధర్నాలు చేస్తూ ఉన్న ఆటో లను ఫైనాన్స్ కట్టలేక ఫైనాన్స్ ఆటోలను తీసుకువెళు న్నారు. మరికొందరైతే జీవనం కడవక ఆటోలను అమ్మేసుకుంటున్నారు. తమ బతుకు అధోగతి పాలవుతుందని ఆటోని నమ్ముకున్నాం డ్రైవర్లు ఆందోళన చెందుతున్నారు.గతంలో రైళ్ల హాఫ్ టికెట్ లేకుండా రైల్లో ప్రయాణించేవారు నేడు మహిళలు ఉచిత బస్ పైన ప్రయాణించటంతో రైళ్ల ఖాళీ డబ్బాలతో మహబూబ్నగర్. హైదరాబాద్ తిరుగుతున్నాయి జనం లేక ఖాళీ డబ్బాల ప్రయాణంతోనే రైళ్ల వెళుతున్నాయి దీంతో రైల్వే ప్రయాణికులు కూడా తగ్గి ఉచిత ఆర్టీసీ పైన వెళుతున్నారు. మరి కొంతమంది కనీసం బస్సులో హాఫ్ టికెట్ పెట్టి ఉంటే ఇంత రద్దీ ఉండకపోతుండనేమోనని చర్చించుకుంటున్నారు ఈ నిర్ణయం ప్రభుత్వానికే వదిలేస్తున్నామని కొందరు అంటున్నారు.

